దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఇసామియాబజార్‌లో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, గులాబ్ శ్రీనివాస్, నాగేందర్‌బాబ్జీ, మహేశ్‌కుమార్, తదితరులు



చెప్పల్‌బజార్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, దిడ్డి రాంబాబు, బండసూరి, తదితరులు

గోల్నాక, న్యూ ఇందిరానగర్‌లో హంస వాహనంపై అమ్మవారిని వైభవంగా అలంకరించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోగ స్వామి, నగేశ్, అంబాదాస్, మహిళలు పూజలు నిర్వహించి, స్థానికులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో డాలర్ నోట్లతో శ్రీమహాలక్ష్మిగా మహంకాళి అమ్మవారు..

లక్ష పుష్పార్చనలో పాల్గొన్న మహిళలు

శ్రీరాజరాజేశ్వరిదేవిగా బతుకమ్మకుంట మైసమ్మ అమ్మవారు

శ్రీమహాగౌరిదేవి అలంకరణలో జైస్వాల్ గార్డెన్ మైసమ్మ అమ్మవారు

శ్రీమహాలక్ష్మిగా అమ్మవారు

వైభవంగా జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు.. అమ్మవారిని దర్శించుకుంటున్న ప్రముఖులు, భక్తులు

అంబర్‌పేట, అక్టోబర్ 8: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం పలు దేవాలయాల్లో అమ్మవార్ల ను వివిధ రూపాల్లో అలంకరించగా.. భక్తులకు దర్శనమిచ్చారు. అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో మహంకాళి అమ్మవారిని డాలర్ నోట్లతో ప్రత్యేకంగా శ్రీమహాలక్ష్మిగా అలంకరించారు. ఈ సందర్భంగా సామూహిక లక్ష పుష్పార్చన నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కోటం అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన సేవా సమితి చైర్మన్ పి.జ్ఞానేశ్వర్ గౌడ్, ముఖ్య సలహాదారుడు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్‌గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిశోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, ప్రతినిధులు పి.గిరిధర్‌గౌడ్, బి.శశికాంత్‌గౌడ్, గడ్డం సునీల్‌గౌడ్, పి.వెంకటేశ్‌గౌడ్, రాకేశ్, ఆర్.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే బతుకమ్మకుంట శ్రీమైసమ్మ దేవాలయంలో అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సమితి అధ్యక్షుడు కోట్ల శివకుమార్, కోట్ల కిరణ్ కుమార్, గౌరీశంకర్, తదితరులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూశారు. అలాగే నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత తిలక్‌నగర్‌లో అమ్మవారి ని దర్శించుకున్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి తిరుమలనగర్‌లో నాగదేవత అమ్మవారిని దర్శించుకున్నారు.

● కార్వాన్ : కార్వాన్ నియోజకవర్గంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వివిధ ఆలయాల్లో కొలువు దీరిన అమ్మవారు రోజుకో అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవార్లను దర్శించుకుంటున్నారు.

● గోల్నాక : గోల్నాక డివిజన్‌లో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అంబర్‌పేట తిరుమలనగర్ శ్రీ రేణుకా ఎల్లమ్మ, నాగులమ్మ ఆల యంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, బి.పద్మ, విజయ్ కుమార్ గౌడ్‌తో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

● గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ శ్రీ మైసమ్మ అమ్మవారు శ్రీ మహాగౌరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రమేశ్, జి.ప్రసన్నాంజనేయులు, సి.యాదవరెడ్డి, పి.వెంకటేశ్ గౌడ్, కె.దిలీప్‌గౌడ్, శ్రీహరిచారి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు రామాగౌడ్, మధుసూదనా చారి, కె.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

● కాచిగూడ : హైదరాబాద్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రజలు కుల,మతాలకు అతీతంగా, వైభవంగా జరుపుకుంటారని నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. శ్రీ నవదుర్గా నవరాత్రి ఉత్సవ సమితి వ్యవస్థాపకుడు గులాబ్ శ్రీని వాస్ గంగపుత్ర ఆధ్వర్యంలో ఇసామియాబజార్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఈకో ఫ్రెండ్లీ 65 అడుగుల దుర్గామాత విగ్రహాన్ని దాత్రిక్ నాగేందర్‌బాబ్జీ, మహేశ్‌కుమార్, బబ్లూ, అంటోనిలతో కలిసి ఆమె దర్శించుకున్నారు.

● యంగ్‌మెన్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బండ సూరి ఆధ్వర్యం లో చెప్పల్‌బజార్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారికి రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బండ వేణు, గోపి, బబ్బి, తదితరులు పాల్గొన్నారు.

జియాగూడలో మాతా జాగరణ్

● అబిడ్స్ : జియాగూడ నల్లపోచమ్మ తుల్జాభవానీ ఆలయం వద్ద మాతా జాగరణ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గాయకులు తమ భక్తి గీతాలాపనతో భక్తులను మంత్ర ముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించగా ..నిర్వాహకులు వారిని సత్కరించారు.

● సుల్తాన్‌బజార్ : దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన ఆవరణలోని బంగారు మైసమ్మ ఆలయంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనురాధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎంవోలు డాక్టర్ నితీష, డాక్టర్ జ్యోతి, డాక్టర్ నీలిమ, నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాత, దవాఖాన సిబ్బంది సూర్యప్రకాశ్, శ్రీనివాస్, కుమార్, బాలరాజు, విజయ్, వినోద, బాబు, సాయి, పద్మ, మంజుల, ముఖేశ్ పాల్గొన్నారు.



అంబర్‌పేట తిరుమలనగర్‌రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు

సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన ఆవరణలో బంగారు మైసమ్మ ఆలయంలో పూజలు చేసిన దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనురాధ ,తదితరులు



తాళ్లగడ్డ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మాతా విశాల్ జాగరణ్‌లో జియాగూడ కార్పొరేటర్ దర్శన్, దుర్గాదాస్ యాదవ్ తదితరులు

కార్వాన్ తుల్జాభవానీ ఆలయం ఆవరణలో జరిగిన పూజల్లో కుల్సంపురా ఇన్‌స్పెక్టర్ సునీల్ , కృష్ణ, శ్రీనివాస్, పరమేశ్, తదితరులు

చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లేగ్రౌండ్‌లో శ్రీ నవదుర్గ నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన 65 అడుగుల అతి పెద్ద ఎకో ఫ్రెండ్లీ అమ్మవారి విగ్రహానికి వరల్డ్ టాలెస్ట్ ఎకో ఫ్రెండ్లీ దుర్గా ఐడల్ అవార్డు దక్కింది. ఈ మేరకు మంగళవారం అమ్మవారి మండపం వద్ద వ్యవస్థాపక ఆర్గనైజర్ గులాబ్ శ్రీనివాస్‌కు శ్రీ త్రిదండి రామానుజ జీయర్‌స్వామితో కలిసి హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధి సుమన్ అవార్డును అందజేశారు.
– సుల్తాన్‌బజార్

గార్బా దాండియాలో బహుమతుల ప్రదానం

అబిడ్స్, అక్టోబర్ 8 : రాజస్థాని ప్రగతి సమాజ్, ఎగ్జిబిషన్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో గార్బా దాండియా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో పాల్గొనే వారికి ఉచితంగా పార్కింగ్ వసతిని కల్పించడంతో పాటు దాండియాలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను ప్రదానం చేస్తున్నారు. రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవిందరాఠి నేతృత్వంలో గార్బా దాండియా ఉత్సవాలు జరుగుతుండగా.. ఉత్సవాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారికి ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, బేగంబజార్ డీఐలు బహుమతులను ప్రదానం చేశారు. గోవిందరాఠి మాట్లాడుతూ .. పదో తేదీ వరకు ఈ గార్బా దాండియా కొనసాగుతుందన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోం : ఎమ్మెల్యే

మెహిదీపట్నం అక్టోబర్ 8 : పేద ప్రజల అభివృద్ధికి ఎంఐఎం పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని, నాంపల్లి అభివృద్ధిని అడ్డుకుంటామంటే ఊరుకోమని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం సాయంత్రం కాంగ్రెస్, ఎంఐఎం నాయకుల బాహాబాహి ఘటన నేపథ్యంలో ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలంటూ ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. అనంతరం ఏసీపీ కార్యాలయ ఆవరణలో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుడు ఫెరోజ్‌ఖాన్ నాంపల్లి నియోజకవర్గంలో ఐఎస్ సదన్ రౌడీషీటర్ అష్రఫ్, మంగళ్‌హాట్ రౌడీషీటర్ అబేద్, మాజీ రౌడీషీటర్ షేక్ సాలెహాలను తీసుకుని పాదయాత్ర చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. అసాంఘిక శక్తులను అడ్డుపెట్టుకుని నియోజకవర్గంలో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించబోమని అన్నారు. పేద ప్రజలను ఫెరోజ్‌ఖాన్ అనుచరులు బెదిరిస్తున్నారని, అల్లాహ్ ఒక కారణంతోనే ఫెరోజ్‌ఖాన్‌ను ఓడించారని, తాము పేదలకు 1000 సార్లు అండగా ఉంటామని తెలిపారు.

గ్లోబల్ హిందూ ఫెడరేషన్ మొబైల్ అప్లికేషన్ ప్రారంభం

రవీంద్రభారతి, అక్టోబర్ 8: గ్లోబల్ హిందూ ఫెడరేషన్ మొబైల్ అప్లికేషన్స్‌ను హైదరాబాద్‌లోని క్లబ్‌హౌజ్‌లో మంగళవారం ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సంస్థలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుభాశ్ అగర్వాల్, కమ్లేశ్ మహారాజ్, బంగారయ్య శర్మ, యోగీశ్‌ప్రభులు .. హిందూ సంస్థలను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యమన్నారు.. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ గ్లోబల్ హిందూ ఫెడరేషన్ చైర్మన్ సీడీ చౌవాన్ మాట్లాడుతూ ..ఈ అప్లికేషన్ ప్రధానంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సంస్థలను ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఉందన్నారు. ప్రతి హిందూ ఫెడరేషన్ వెబ్‌సైట్‌ను www giobalhindufederation.netay నమోదు చేసుకొని కలిసి పోరాడా లని ఆయన పిలుపునిచ్చారు. వీరధర్మజస్వామి, శ్యామ్ సుందర్, కొత్తకొండ రాజు, జిగ్నేష్ జోషి, రమేశ్, గోవింద్ రాజు, గాయత్రి, దేవిక, పరమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

దసరా సభ నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

మెహిదీపట్నం అక్టోబర్ 8 : కార్వాన్ నియోజకవర్గం, లంగర్‌హౌస్ సంగం రాంలీలా మైదానంలో దసరా రోజున నిర్వహించే సభకు జీహెచ్ ఎంసీ తరపున ఏర్పాట్లు చేపట్టాలంటూ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు బోగి బాల్‌రాజ్.. సర్కిల్ –13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖకు వినతిపత్రం అందచేశారు. శనివారం జరిగే దసరా సభను వైభవంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, మాజీద్, తదితరులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

గోల్నాక, అక్టోబర్ 8 : నల్లకుంట డివిజన్‌కు చెందిన ఆర్.సునీత ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆమెకు మాజీ మంత్రి హరీశ్‌రావు సిఫారసు లేఖతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.32వేల విలువగల చెక్కును మంగళవారం గోల్నాక కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ బాధితురాలికి అందజేశారు

రేపటి నుంచి సాయిబాబా ఉత్సవాలు

కాచిగూడ,అక్టోబర్ 8: షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోల్నాకలోని సాయిబాబా దేవాలయంలో ఈ నెల 10 నుంచి 12 వరకు సాయిబాబా 106వ మహాసమాధి, దేవాలయ 36వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు గోల్నాక సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ అధ్యక్షుడు కాటం యాదయ్యయాదవ్, ఉపాధ్యక్షుడు రామరాజు తెలిపారు. వారు మాట్లాడుతూ.. 10 నుంచి భక్తుల సౌకర్యార్థం కోసం పూజలు, భజనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి సంతోశ్‌కుమార్,కార్యదర్శి శ్రీనివాస్, మేనేజర్ గోవింద్‌రాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా కృషి

మెహిదీపట్నం అక్టోబర్ 8 : అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం కార్వాన్ నియోజకవర్గంలో పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు.

సుల్తాన్‌బజార్ : నాంపల్లి గృహకల్ప ఆవరణలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం భవనం ఆవరణలో మహిళా నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై.. మహిళా ఉద్యోగినులతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్‌లు బంద్రు శోభారాణి, కాలువ సుజాత, టీజీవో మహిళా అధికారినులు శిరీష, సుజాత, పూనమ్, జయశ్రీ, రేవతి, లావణ్య, సబితా, అలివేలు, మహేశ్వరీ, శ్రీలీల, డాక్టర్ పద్మ, స్వర్ణలత, టీజీవో అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారా యణ, జిల్లా అధ్యక్షుడు ఎంబీ క్రిష్ణయాదవ్, నగర శాఖ అధ్యక్షుడు గండూరి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బతుకమ్మ వేడుకలు

అబిడ్స్ : మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో గల యూనియన్ కార్యాలయం వద్ద మంగళవారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎంఎస్ఎంయూ, ఐఎన్‌టీయూసీ మహిళా కమిటీ చైర్ పర్సన్ ఎల్ మెర్సీ వేడుకలు ఘనంగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జీహెచ్ఎంసీ మహిళా ఉద్యోగులు సంప్రదాయ దుస్తులను ధరించి బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కార్పొరేటర్ విజయారెడ్డి, మాజీ ఎంపీ హనుమంతరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్ యాదవ్, సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : టీఎన్జీవో కేంద్ర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ , సంఘం అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, మహిళా నాయకులు ఉమాదేవి, శైలజ, అనురాధ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి హరిక్రిష్ణ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కోశాధికారి బాలరాజు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మేడ్చల్ భరత్ కుమార్, సంఘం నాయకులు నరసింహారెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అరుణ్ కుమార్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి గంగాధర్ పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : కోఠిలోని ఆర్ఎఫ్‌పీటీసీ యూపీహెచ్‌సీ ఆవరణలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులు బతుకమ్మ ఆడిపాడా రు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జయంతి, ఫార్మాసిస్టు తేజు, డీఈవో ఉషాశ్రీ విద్య, ఏఎన్ఎంలు సుహాసిని, పద్మ, జయ, ఇందిర, రాధ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : కోఠిలోని తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ కార్యాలయ ఆవరణలో వేపకాయల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతిలో పూచే అందమైన పూలతో బతుకమ్మలను పేర్చారు. ఈ సందర్భంగా టెస్కాబ్ సీజీఎం జ్యోతి బతుకమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్యాంక్ ఆవరణలో బతుకమ్మ వేడుకలను జరుపుకునేందుకు అనుమతించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుకు, బ్యాంక్ యాజమాన్యానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గాంధీ వారసత్వాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గం

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 8 : ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి పేరిట వారణాసిలోని గాంధీ సామాజిక సేవా సంస్థ అఖిల భారత సర్వ సేవా సంఘ్‌కు చెందిన 12 వారసత్వ భవనాలను కూల్చివేయడం దుర్మార్గమని అఖిల భారత సర్వ సేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ షేక్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర కార్యాలయంలో గాంధీ వారసత్వ భవనాల కూల్చివేతలను నిరసిస్తూ కొవ్వొత్తులు వెలిగించి మౌన ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ అజీజ్ పాషా, శంకర్ నాయక్, గరిప్రసాద్, రామ్‌మోహన్, రూప్ సింగ్, ఉపాధ్యక్షులు చందు పాల్గొన్నారు.

టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావుకు అభినందన

సుల్తాన్‌బజార్ : ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ బ్యాంక్ రెండు వేల కోట్ల టర్నోవర్ సాధించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్‌రావును రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రత్యేకంగా అభినందించారు.

దసరాకు ఊరెళ్తున్నరా.. జాగ్రత్తలు పాటించండి

ఏసీపీ విజయ్ శ్రీనివాస్

మెహిదీపట్నం అక్టోబర్ 8: ప్రజలకు శాంతి, భద్రతలను అందించడానికి పోలీసు లు అహర్నిశ లు కృషి చేస్తున్నారని ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన ఏసీపీ కార్యాలయంలో మాట్లాడుతూ.. దసరా ఉత్సవాలకు ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా ఉండటానికి ప్రజలు స్వచ్ఛందంగా పోలీసులకు సహకరించాలన్నారు. ఊర్లకు వెళ్లేవారు స్థానిక కాలనీ సంక్షేమ సం ఘం వారికి, పోలీసులకు సమాచా రం ఇవ్వాలని తెలిపారు. పండుగల సమయంలో బందోబస్తును ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని, సీసీ కెమెరాలతో పరిస్థితిని సమీక్షిస్తామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహాయసహకారాలు అందిం చి ప్రశాంతవాతావరణం కోసం స హకారం అందించాలని కోరారు.

రైలు ఢీకొని యువకుడు మృతి

కాచిగూడ, అక్టోబర్ 8: ఇయర్ ఫోన్ పెట్టుకుని పట్టాల పక్కన నడు చుకుంటూ వెళ్తున్న ఓ యువకుడిని రై లు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ వివరాల ప్రకారం .. బిహార్ రాష్ట్రానికి చెందిన షేక్‌బోలా కుమారుడు మహమ్మద్ ముస్తాక్(19) వెల్డర్ పనిచేస్తుంటాడు. సోమవారం బుద్వేల్ రైల్వేస్టేషన్ సమీపంలో ఇయర్ ఫోన్ పెట్టుకుని పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా.. అదే స మయంలో వచ్చిన రైలు ఢీకొనడంతో ముస్తాక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రైల్వే పోలీసులు అతడిని ఉస్మానియా దవాఖానకు తరలించా రు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈమేరకు కేసు న మోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నారు.